PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 23 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 78
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఆటో ఎగుమతుల జోరు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం వృద్ధి చెందినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. ఈ కాలంలో మొత్తం ఎగుమతులు 14,57,461 యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 11,92,566 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహన ఎగుమతులు రికార్డు స్థాయికి చేరటంతో పాటు ద్విచక్ర, వాణిజ్య వాహన విభాగాల్లో బలమైన పెరుగుదల ఈ వృద్ధికి కారణమని సియామ్ పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహన ఎగుమతులు 2,04,330 యూనిట్లుగా ఉన్నాయి. పశ్చిమాసియా సహా అమెరికా మార్కెట్లలో స్థిరమైన డిమాండ్ కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## 1000 ఏళ్ల చోళ రాజధాని

- భారతీయ బాబిలోనియన్‌గా పేర్కొన్న చరిత్రకారులు
- నేటి నుంచి 5 రోజుల పాటు వేడుకలు
- గంగైకొండ చోళపురంలో బృహదీశ్వర ఆలయాన్ని తలపించే శివాలయం



## ఓటర్ల జాబితాపై స్తంభించిన పార్లమెంటు

- ఉభయసభల్లో విపక్షాల నిరసనలు
- చర్చ.. రచ్చ ద్వంద్వవైఖరి: ప్రభుత్వం
- "ఆపరేషన్ సిందూర్‌పై తొలుత చర్చ చేపట్టాలని సభా వ్యవహారాల సంఘం సమావేశంలో అంగీకారం కుదిరింది
- నిబంధనలకు విరుద్ధంగా నినాద ఫలకాలతో సభకు రావడం తగదు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- సాయంత్రం సోనియాగాంధీతో భేటీ
- సుదీర్ఘకాలం తరువాత కలుస్తున్న సీఎం
- గతేడాది మార్చి తరువాత మళ్లీ ఇప్పుడేకీలక అంశాలపై చర్చించే అవకాశం
- రేపు ఇండి కూటమి ఎంపీలతో.. ఏఐసీసీ సమావేశం
- బీసీల 42 శాతం రిజర్వేషన్లపై..పవర్ పాయింట్ ప్రజెంటేషన్



సూర్య న్యూస్ హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై పార్టీ అధిష్టానంతో చర్చించనున్నారు. అలాగే రిజర్వేషన్ల పెంపు, ఆవశ్యకతను తెలుపుతూ ఇండి కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సామాజిక వర్గాల వారీ వివరాలను - మిగతా2లో



## రాజీపడలేకే.. రాజీనామా?

- జస్టిస్ వర్మ అభిశంసన అంశమే కారణమా?
- అభిశంసనపై విపక్షాల నోటీసును సమ్మతించిన జగదీప్ ధన్‌ఖడ్
- ఆ నోటీసుకు ఓకే చెప్పడాన్ని జీర్ణించుకోని ప్రభుత్వం!
- ఆ కారణంగానే బీఏసీ భేటీకి నడ్డా, రిజిజు డుమ్మా
- వీళ్ల గైర్హాజరీతో ఆగ్రహంతో రాజీనామా చేసిన ధన్‌ఖడ్!

3లో




## స్థానిక పోరు.. కారు హుషారు!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార ఎజెండా, అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ దిశానిర్దేశం
- సమన్వయ కమిటీల ఏర్పాటుపై కసరత్తు.. కీలక నేతలకు ప్రచార బాధ్యతలు
- పార్టీ విజయావకాశాలపై సర్వేలు.. 18కిపైగా జెడ్పీల్లో గెలుస్తామని అంచనాలు

## పథకాల అమల్లో కలెక్టర్లే కీలకం

- పథకాల ఫలాలు పేదలకు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- సంక్షేమ హాస్టళ్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి
- వారంలో ఒకరోజు అధికారులంతా హాస్టళ్లలో బస చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రుల ఆదేశం
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం, కొండా, అడ్లూరి



సూర్య న్యూస్ హైదరాబాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రధానపాత్ర పోషించాలని మంత్రులు చెప్పారు. ఆయా సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. వివిధ శాఖల ముఖ్య - మిగతా2లో



## కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ!

- 2018-19లో 199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు విషయంలో చుక్కెదురు
- గడువు ముగిశాక రిటర్న్ దాఖలు చేశారు.. తద్వారా ఐటీ చట్టాన్ని పార్టీ ఉల్లంఘించింది
- ఆదాయపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ వ్యాఖ్యలు



## బ్రిటిష్ ఫైటర్ జెట్ ఎగిరింది!

- ఎట్టకేలకు బ్రిటన్‌కు...
- సాంకేతిక లోపంతో నెలకుపైగా కేరళలో నిలిపివేత
- కీలక హైడ్రాలిక్ వ్యవస్థ వైఫల్యంతో యుద్ధవిమానం ఎగరలేకపోయింది.
- ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన, ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం ఉందా

- ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలుస్తుందా?
- బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై గవర్నర్ ప్రశ్నలు
- అడ్వకేట్ జనరల్‌తో జిష్ణుదేవ్ వర్మ సమావేశం
- రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని చట్టానికే సవరణ
- ఇది చట్టపరంగా ఉన్న హక్కేనన్న ఏజీ
- మరింత మంది నిపుణులతో ఆర్డినెన్స్‌పై చర్చిస్తున్న గవర్నర్.. త్వరలోనే నిర్ణయం!




సూర్య న్యూస్ హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డితోపాటు మరికొందరితో మంగళవారం రాజ్‌భవన్‌లో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డినెన్స్‌కు సంబంధించి కొన్ని కీలక ప్రశ్నలు, సందేహాలను గవర్నర్ లేవనెత్తినట్లు తెలిసింది. ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసే అధికార పరిధి రాష్ట్ర స్థాయిలో ఉందా? న్యాయపరంగా ఇది నిలుస్తుందా? అని ప్రశ్నించినట్లు - మిగతా2లో




## బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం.. సీఎం నేతృత్వంలో ఢిల్లీకి బృందం

- పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేలా అన్ని పార్టీల మద్దతు కూడగడతాం
- ప్రధానిని, రాహుల్, ఖర్గేనూ కలుస్తాం
- రిజర్వేషన్ల అంశం కేంద్రం, రాష్ట్రం మధ్య సమస్య
- రాంచందర్‌రావు అర్థం చేసుకోలేదు
- బీసీలు, దళితులంటే ఆయనకు చిన్నచూపు: భట్టి

# పథకాల అమల్లో కలెక్టర్లే కీలకం

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, వాటిని అర్హులకు చేరేలా కలెక్టర్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దానికనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

**హాస్టళ్లలో నాణ్యమైన భోజనం**

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. హాస్టళ్ల నిర్వహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒకరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేసేలా చూడాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దన్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ



లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారునికి ఎలాంటి భారం కలగకుండా చూడాలని ఆదేశించారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్.శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితా రాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక పోరు.. కారు హుషారు!

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. ఈ వారాంతంలో నియోజకవర్గ స్థాయిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ప్రకటించారు. ఆలోగా జిల్లాలు, నియోజకవర్గాలవారీగా సమావేశ తేదీలను నిర్ణయించే బాధ్యతను మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలకు అప్పగించారు. ఈ సమావేశాలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలతోపాటు జిల్లా ముఖ్య నేతలు కూడా హాజరుకానున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, అభ్యర్థుల ఎంపికలో అనుసరించే విధివిధానాలను కేసీఆర్ దిశానిర్దేశానికి అనుగుణంగా పార్టీ కేడర్‌కు వివరించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్‌లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించనున్నారు. 20 నెలలుగా కాంగ్రెస్ పాలనా వైఫల్యాలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య లోపం, బీసీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలపై కేడర్‌కు అవగాహన కల్పించనున్నారు.

సమన్వయ కమిటీల ఏర్పాటుపై కేటీఆర్ దృష్టి

స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతర్గతంగా సమన్వయం కోసం పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీల ఏర్పాటుపై కేటీఆర్ దృష్టి సారించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలకు ఈ కమిటీల్లో చోటు కల్పించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే లేదా నియోజకవర్గ ఇన్‌చార్జి సమన్వయకర్తగా వ్యవహరించే కమిటీల్లో గ్రామాలవారీగా రాజకీయ పరిస్థితులను మదింపు చేయనున్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్ల అధారంగా అభ్యర్థుల ఎంపిక, ఇతర పార్టీల నుంచి చేరికలు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీకి దూరమైన నాయకులు,




కార్యకర్తలను తిరిగి చేర్చుకోవడం వంటి అంశాలపై సమన్వయ కమిటీలు దృష్టి సారించనున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన చర్చ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో వారికి ప్రాధాన్యం ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు అవసరమైన చోట ముఖ్య నేతలను కూడా ప్రచార బరిలోకి దించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు మాజీ మంత్రులు ప్రచార కమిటీల్లో ఉంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. స్థానిక ఎన్నికలు జరగని హైదరాబాద్, మేడ్చల్ జిల్లా పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులకు కూడా ఇతర జిల్లాల్లో సమన్వయం, ప్రచార బాధ్యతలు అప్పగించాలని పార్టీ భావిస్తోంది.

**స్థానిక ఎన్నికలపై సర్వేలు**

స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు, నియోజకవర్గ ఇన్‌చార్జీల పనితీరు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, కాంగ్రెస్, బీజేపీలపై ఓటర్ల మనోగతం తదితరాలపై ఇటీవల బీఆర్ఎస్ తరఫున కొన్ని సర్వేలు జరిగాయి. ఈ సర్వే ఫలితాలను విశ్లేషించిన బీఆర్ఎస్.. 31 జిల్లా పరిషత్‌లకుగాను 18 నుంచి 20 జిల్లా పరిషత్‌లను గెలుచుకుంటామని అంచనా వేస్తోంది. రిజర్వేషన్ల ఖరారు తర్వాత జెడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికలోనూ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటూ అభ్యర్థులను ఎంపిక చేయాలని భావిస్తోంది. ఈ నెల 24న కేటీఆర్ జన్మదిన వేడుకల అనంతరం పార్టీ యంత్రాంగాన్ని స్థానిక ఎన్నికలకు సిద్ధం చేసేలా కార్యాచరణ వేగవంతం చేస్తామని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

# ఊహాగానాలతో నిర్ణయాలు కుదరదు

హైదరాబాద్

అక్రమ వినియోగానికి, రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉంటుందన్న ఊహాగానాలతో వాహన మార్పిడిని అడ్డుకోలేరని రవాణా శాఖ అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. ఇన్నోవా (ట్రాన్స్‌పోర్టు) వాహనాన్ని.. మ్యాక్సీ క్యాబ్ నుంచి ఓమిని బస్ (నాన్ ట్రాన్స్‌పోర్టు)గా మార్చడానికి నిరాకరించే నిబంధనలు చట్టంలో లేనప్పుడు అందుకు ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులు కాపీ అందిన నాటి నుంచి ఆరు వారాల్లో చట్టప్రకారం ఓమిని బస్‌గా మార్పు చేయాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీ చేసింది. తన ఇన్నోవా వాహనాన్ని మాక్సీ క్యాబ్ నుంచి ఓమిని బస్‌గా మార్చడానికి తిరస్కరిస్తూ 2022, 2025లో రవాణా శాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన రత్నాజీరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె శరత్ మంగళవారం విచారణ చేపట్టారు. వాహనాన్ని ఓమిని బస్‌గా మార్చేందుకు స్లాట్ బుక్ చేసుకుని పన్నులు, చార్జీల కింద రూ.2 లక్షల డీడీని కూడా పిటిషనర్ తీసుకున్నట్లు అతడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాహనం మార్పునకు అధికారులు నిరాకరించడంతో 2022లో పిటిషనర్ ఇదే హైకోర్టును ఆశ్రయించారని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించినా పిటిషనర్ దరఖాస్తును అధికారులు మరోసారి 2025, మార్చిలో తిరస్కరించారని చెప్పారు. వాహన మార్పు కారణంగా సర్కార్ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అక్రమంగా వాహనాన్ని మానవ రవాణా కోసం వినియోగించే అవకాశం కూడా ఉందని అనుమానం వ్యక్తంచేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. మార్పిడిపై నిషేధానికి సంబంధించి



రవాణా శాఖ అధికారులు ఎలాంటి నిబంధనలు సమర్పించలేదని, ఊహలతో తిరస్కరణ సరికాదని చెప్పారు. 6 వారాల్లో వాహనం మార్పిడికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలకు వివరించనున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించుకుని కేంద్రానికి పంపిన రెండు బీసీ బిల్లులను ఆమోదించేలా పార్లమెంటులో చర్చ పెట్టాలని ఎంపీలను కోరనున్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కూడా కలిసి ఈ అంశంపై మాట్లాడనున్నట్టు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రమే సోనియాగాంధీని కలవనున్నారు. సుదీర్ఘకాలం తరువాత ఆమెను సీఎం కలుస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. చివరిగా గత ఏడాది మార్చిలో సోనియాను కలిసిన రేవంత్‌రెడ్డి.. మళ్లీ ఇన్నాళ్ల తరువాత కలుస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక సోనియాతో రేవంత్ భేటీ అవుతుండడం మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఆమెతో చర్చించనున్నట్లు సమాచారం.

**ఈ నెల 30న 'ప్రగతి' సమావేశం**

పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై చర్చ!

ఈ నెల 30న జరగనున్న ప్రగతి సమావేశంలో ప్రధాని మోదీ పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై ప్రభావిత రాష్ట్రాలతో చర్చించే అవకాశాలున్నాయి. ఈ మేరకు మంగళవారం రాష్ట్రాలకు కేంద్రం నుంచి సమాచారం అందింది. వాస్తవానికి ఇప్పటికే రెండు దఫాలుగా ప్రగతి సమావేశం అజెండా నుంచి పోలవరం బ్యాక్ వాటర్ ముంపు అంశం మాయమయింది. ప్రధానమంత్రి స్వయంగా ప్రగతి సమావేశంలో పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై చర్చిస్తారని రెండు దఫాలుగా సమాచారం ఇచ్చినా, అజెండా నుంచే ఈ అంశం పూర్తిగా మాయమైంది. ఈ నెల 30వ తేదీన జరిగే సమావేశంలోనైనా ఈ అంశం చర్చకు వస్తుందా...? లేక మాయమవుతుందా...? అనే దానిపై డైలమా నెలకొంది.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం ఉందా

-మొదటిపేజీ తరువాయి




సమాచారం. అయితే.. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే అ?ధికారం ఆర్టికల్ 243 డి(6) ప్రకారం రాజ్యాంగం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించింది. అదేవిధంగా ఆర్టికల్ 243 టి(6) ప్రకారం మునిసిపాలిటీల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగం కల్పించిన ఈ అధికారాల ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం ఎంపిరికల్ డేటా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తుందని, రాజ్యాంగం ప్రకారమే ఈ ఆర్డినెన్స్ ఉందని అడ్వకేట్ జనరల్ ఈ సందర్భంగా గవర్నర్‌కు వివరించినట్లు తెలిసింది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించినట్లుగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు కదా! అని గవర్నర్ ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై ఏజీ స్పందిస్తూ.. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఎ)కు మాత్రమే సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం భావించిందని, ఈ ఆర్డినెన్స్‌లో ఎవరెవరికి ఎంతెంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ప్రస్తావన లేదని చెప్పినట్లు తెలిసింది. కానీ, సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను ఉటంకిస్తూనే ఆర్టికల్ 285(ఎ) సెక్షన్ ఉంది కదా! అని గవర్నర్ అన్నట్లు సమాచారం. అయితే.. ఆర్డినెన్స్ వచ్చాక మాత్రమే ఎంతశాతం రిజర్వేషన్లు అనేది జీవో ద్వారా ఇస్తారని, అంతవరకు సుప్రీంకోర్టు తీర్పును కూడా ఉల్లంఘించినట్లు కాబోదని ప్రభుత్వ న్యాయనిపుణులు చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఆర్డినెన్స్ వ్యవహారంపై గవర్నర్ మరింత మంది న్యాయనిపుణులతోనూ మాట్లాడుతున్నారు. అన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాక దీనిపై ఆయన నిర్ణయం తీసుకోనున్నారని తెలిసింది. ఈ నిర్ణయం కూడా అతిత్వరలోనే ఉండవచ్చని తెలుస్తోంది.

## బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం.. సీఎం నేతృత్వంలో ఢిల్లీకి బృందం

హైదరాబాద్

బీసీలకు 42% రిజర్వేషన్ల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు, ఇతర నేతలతో కూడిన రాష్ట్ర బృందం ఢిల్లీకి వెళ్లనుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున.. బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడానికి అన్ని పార్టీల మద్దతు కోరేందుకు ఈ బృందం వెళుతోందన్నారు. తమ పార్టీకి చెందిన 100 మంది ఎంపీలు కూడా తమతో కలిసి వస్తారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను కలిసివచ్చే పార్టీల అధ్యక్షులకు వివరించి, ఆ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల మద్దతు కూడగడతామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, తమ పార్టీ లోక్‌సభాపక్ష నేత రాహుల్‌గాంధీ, రాజ్యసభాపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను కూడా కలుస్తామన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తాయన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. ఈ రిజర్వేషన్లపై ఎలాంటి న్యాయపరమైన సమస్యలు వచ్చినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో డిప్యూ టీ సీఎం మాట్లాడారు. శాసనసభలో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సహకరించారని, పార్లమెంటులోనూ ఆమోదం పొందడానికి ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు కలిసివస్తారని ఆశిస్తున్నామని అన్నారు. అసెంబ్లీలో సహకరించిన పార్టీలు.. పార్లమెంటులో అందుకు భిన్నంగా వ్యవహరిస్తాయని తాము అనుకోవడం లేదని చెప్పారు.

**ప్రధాని సైతం నిర్ణయం మార్చుకునేలా చేశాం..**

కులగణన వద్దన్న ప్రధాని నరేంద్ర మోదీ సైతం జనగణనలో కులగణన చేర్చి చేపట్టేలా తెలంగాణ ప్రభుత్వం చేసిందని భట్టివిక్రమార్క అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఈ పద్ధతిలో కులగణన జరగలేదని, తెలంగాణ చేపట్టిన కులగణన దేశానికి దిశానిర్దేశం చేసిందని పేర్కొన్నారు. కులగణనకు సంబంధించి కేంద్రం ఏ సమాచారం అడిగినా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కులగణన విషయంలో అన్నిరకాల పరిణామాలనూ ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకెళుతోందని చెప్పారు. ఇక మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లకు ఎలాం టి ఇబ్బంది రావొద్దన్న ఉద్దేశంతో ఆర్డినెన్స్ తెస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30 లోపు స్థా నిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఆర్‌టీఐ కమిషనర్లలో ఒక్క బీసీ లేరన్న విమర్శలపై స్పందిస్తూ.. ఇతర కార్పొరేషన్ల పోస్టుల్లో సామాజిక న్యాయం ఉంటుందని చెప్పారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినవారు అన్నింటినీ గాలికి వదిలేశారని, తమకు నిబద్ధత ఉన్నందున ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామని చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు దళితులు, బీసీలంటే చిన్నచూపు అని భట్టివిక్రమార్క ఆరోపించారు. ఈ వర్గాల కోసం ఏ రాష్ట్రం ప్రయత్నించినా అడ్డుగా మాట్లాడటం ఆయనకు అలవాటన్నారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో రోహిత్ వేముల మృతి సంఘటనలో ఆయన పాత్ర ఏమిటో అందరికీ తెలుసునన్నారు. రిజర్వేషన్ల బిల్లును తాము తెచ్చినందున.. తామే పరిష్కరించుకోవాలని రాంచందర్‌రావు అంటున్నారని.. కానీ ఇది కేంద్రం, రాష్ట్రం మధ్య నెలకొన్న సమస్య అని తెలిపారు. బీజేపీకి సంబంధించింది కాదన్నారు. ఈ విషయాన్ని రాంచందర్‌రావు సరిగా అర్థం చేసుకోనట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. రాంచందర్‌రావు పంపించిన లీగల్ నోటీసు గురించి ప్రస్తావించగా.. తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. లీగల్ నోటీసు అందిన తర్వాత పార్టీపరంగా, వ్యక్తిగతంగా సమాధానం చెబుతామని ఆయన తెలిపారు.

# రాజీపడలేకే.. రాజీనామా?

న్యూఢిల్లీ

గుండె సంబంధ యాంజియోప్లాస్టీ, అనారోగ్యం కారణంగా ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు సోమవారం జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించిన కొద్దిసేపటికే ఆయన నిజంగానే అంత అనారోగ్యంగా ఉన్నారా? లేదంటే మోదీ సర్కార్‌పై మరింత అసహనంతో రగిలిపోయారా?. ఆయనకు కోపం తెప్పించిన విషయమేంటి?. అందుకు స్పందనగా మోదీ సర్కార్ ఏం చేసింది? ఇలాంటి వరుస ప్రశ్నల పరంపర సోమవారం మొదలై గంటలు గడుస్తున్నకొద్దీ సందేహాలు, విశ్లేషణలు మరింత ఎక్కువయ్యాయి. కాలిన కరెన్సీ కట్టల ఉదంతంలో అభిశంసనను ఎదుర్కోబోతున్న అలహాబాద్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ పరోక్షంగా ధన్‌ఖడ్ పదవికి ఎసరుపెట్టారని మెజారిటీ విపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. సాధారణంగానే న్యాయవ్యవస్థపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించే ధన్‌ఖడ్ అరుదుగా వచ్చే జడ్జీల అభిశంసన అవకాశాన్ని తన హయాంలో విజయవంతంగా పూర్తిచేయాలన్న అత్యుత్సాహం చివరకు కేంద్రప్రభుత్వానికి కోపం తెప్పించిందని తెలుస్తోంది.

మీ ఏకపక్ష నిర్ణయంపై తాము తీవ్ర అసంతృప్తితో ఉన్నామని తెలియజేప్పేందుకే పార్లమెంట్ వ్యవహారాల సలహా కమిటీ(బీఏసీ) భేటీకి రాజ్యసభ పక్షనేత జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజులు రాలేదని తెలుస్తోంది. దీనిపై ధన్‌ఖడ్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారని విశ్లేషణలు వెలువడ్డాయి. అన్ని విషయాల్లో ప్రభుత్వానికి మద్దతు పలికే తనను ఇలా కేంద్రప్రభుత్వం ఒకే ఒక్క అంశాన్ని సాకుగా చూపి అవమానించిందనే తీవ్ర అసహనంతో వెంటనే ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారని తెలుస్తోంది.

**మధ్యాహ్నం 1 గంట నుంచి 4.30 మధ్యలోనే..**

సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 గంటల మధ్యలోనే ప్రభుత్వానికి, ఉపరాష్ట్రపతికి మధ్య సఖ్యత ఒక్కసారిగా, పూర్తిగా చెడిందని కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌చేశారు. "కీలక అంశాలపై చర్చించేందుకు సోమవారం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ధన్‌ఖడ్ సారథ్యంలో బీఏసీ భేటీ జరిగింది. ఈ భేటీకి నడ్డా, రిజిజు హాజరయ్యారు. మళ్లీ 4.30 గంటలకు సమావేశమవుదామని ధన్‌ఖడ్ చెప్పారు. ఆ



సమయంలో భేటీకి నడ్డా, రిజిజు రాలేదు. కనీసం రావట్లేదని ధన్‌ఖడ్ సమాచారం ఇవ్వలేదు. దీంతో ఆయనకు పరువు పోయినంత పనైంది. దాంతో చేసేదిలేక భేటీని మంగళవారం మధ్యాహ్నానికి వాయిదావేసి ఆయన నిరుత్సాహంగా వెళ్లిపోయారు"అని జైరాం వెల్లడించారు.

**ఖర్గేకు అవకాశం ఇవ్వడమూ మరో కారణమా?**

సోమవారం ఉదయం సభలో ప్రశ్నోత్తరాల గంట ముగిశాక రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు ధన్‌ఖడ్ అనుమతించారు. దీంతో ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలపై కేంద్రప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తూ ఖర్గే ప్రసంగించారు. ఆపరేషన్‌సిందూర్‌పై వారం తర్వాత చర్చకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ ఖర్గేకు ముందే ఆ అంశంపై అవకాశమిచ్చి తమపై విమర్శలు గుప్పించే అవకాశం అనవసరంగా ఇచ్చారని ధన్‌ఖడ్‌పై మోదీ సర్కార్ గుర్రుగా ఉందని కొందరు బీజేపీ పార్లమెంట్ సభ్యులే చెప్పడం గమనార్హం.

పుండుమీద కారం చల్లినట్లుగా ఖర్గే ప్రసంగించిన వెంటనే జడ్జి వర్మపై అభిశంసనకు సంబంధించి రాజ్యసభలో కేవలం విపక్ష సభ్యుల నోటీస్‌ను ధన్‌ఖడ్ ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నోటీస్‌పై అధికారకూటమి ఎంపీల సంతకాలు లేవు. అయినాసరే దానికి ధన్‌ఖడ్ ఆమోదముద్రవేయడం ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. ఇదే అంశంపై లోక్‌సభలో జడ్జిపై అభిశంసన తీర్మానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సమయంలోనే ఆ నోటీస్‌కు రాజ్యసభ చైర్మన్ హోదాలో ధన్‌ఖడ్ ఆమోదం తెలపడాన్ని మోదీ సర్కార్ తీవ్ర అవమానంగా భావించినట్లు తెలుస్తోంది. విపక్షాల నోటీస్ ఆమోదంతో ఇకపై జరిగే అభిశంసన ప్రక్రియ మొత్తం విజయమంతా విపక్షాల ఖాతాలో పడిపోతుందన్న అక్కసు అధికారపక్షంలో పెరిగింది. దీని తర్వాతనే ఖర్గే, రిజిజులు బీఏసీ భేటీకి డుమ్మా కొట్టడం, ధన్‌ఖడ్ అసహనం వ్యక్తంచేయడం చకచకా జరిగిపోయాయని తెలుస్తోంది.

**అవమానించిన నడ్డా!**

రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా నడ్డా ఉద్దేశపూర్వకంగా కల్పించుకున్నారు. అధ్యక్షస్థానంలో కూర్చున్న ధన్‌ఖడ్‌కు వేలు చూపిస్తూ.. "ఇక్కడ ఖర్గే మాట్లాడింది ఏదీ రికార్డింగ్‌లోకి వెళ్లదు. నేను ఏం మాట్లాడితే అది మాత్రమే రికార్డుల్లోకి వెళ్తుంది"అని అన్నారు. "ఖర్గే ప్రసంగంవేళ నిష్పాక్షికంగా ధన్‌ఖడ్ సభ నడుపుతుంటే నడ్డా కల్పించుకున్నారు. అలా అవమానించడం ఆయన తట్టుకోలేకపోయారు.

**ఇది ఆకస్మిక నిర్ణయమే**

రాజీనామా లేఖలో పేర్కొన్న 'అనారోగ్యం'కారణం కానేకాదని ఉపరాష్ట్రపతి సచివాలయం సైతం పరోక్షంగా ధ్రువీకరిస్తోంది. ఉపరాష్ట్రపతి జూలై 23వ తేదీన జైపూర్‌లో ఒకరోజు పర్యటన తాజాగా ఖరారైంది"అని సోమవారం మధ్యాహ్నం 3.53 గంటలకు ఉపరాష్ట్రపతి సెక్రటేరియట్ ఒక ప్రకటనలో పేర్కొంది. మరికొన్ని గంటల్లో సొంత రా ష్ట్రపర్యటనకు సంసిద్ధమైన వ్యక్తి మదిలో రాజీనామా ఆలోచన ఉండదని, సోమ వా రం జరిగిన అనూహ్య పరిణామాలే ఆ యనను రాజీనామాకు ఉసిగొల్పాయని తెలుస్తోంది.

**ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా: మోదీ**

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పదవికి సోమవారం రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'శ్రీ జగదీప్ ధన్‌ఖడ్‌జీకి భారత ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో మన దేశానికి సేవ చేయడానికి అనేక అవకాశాలు లభించాయి. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా" అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ!

న్యూఢిల్లీ

పార్టీ విరాళాలకు సంబంధించి పన్ను మినహాయింపు విషయంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2018–19 ఆర్థిక సంవత్సరానికిగాను విరాళాల రూపంలో వచ్చిన రూ.199.15 కోట్ల ఆదాయంపై పన్ను మినహాయింపును ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పీలును ఆదాయపన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) తోసిపుచ్చింది. ఆ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీ రిటర్న్‌ను 2018 డిసెంబరు 31లోపు దాఖలు చేయాల్సిందని, అయితే కాంగ్రెస్ పార్టీ గడువు ముగిసిన తర్వాత 2019 ఫిబ్రవరి 2న దాఖలు చేసిందని ఐటీఏటీ గుర్తుచేసింది. గడువు ముగిసిన తర్వాత రిటర్న్ దాఖలు చేయడం ద్వారా ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 13–ఏలో నిబంధనలను కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించిందని, తద్వారా పన్ను మినహాయింపు పొందే అవకాశం లేదని ఐటీఏటీ తేల్చిచెప్పింది. సెక్షన్ 13–ఏలోని 139 (4బీ) ప్రకారం రాజకీయ పార్టీలు విరాళాల రూపేణా వచ్చిన ఆదాయంపై పన్ను మినహాయింపు పొందాలంటే తప్పనిసరిగా గడువు తేదీ లోపల రిటర్న్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. అలాగే.. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 12–ఏ కింద స్వచ్ఛంద సంస్థలకు ఆలస్యంగా రిటర్న్ దాఖలుకు



అవకాశం ఇస్తున్న విధంగానే పార్టీకీ ఇవ్వాలంటూ కాంగ్రెస్ చేసిన అప్పీలును ఐటీఏటీ తోసిపుచ్చింది. 2018–19 ఆర్థిక సంవత్సరంలో పార్టీ రూ.14.49 కోట్లను నగదు రూపంలో సేకరించిందని.. వీటిలో చాలామటుకు దాతకు రూ.2వేల చొప్పున పరిమితికి మించి స్వీకరించడం ద్వారా ఐటీ నిబంధనలను ఉల్లంఘించిందని ఐటీఏటీ పేర్కొంది.

# నా బ్యాటరీ నేనే మార్చుకుంటా!

రోబోలు రోజు రోజుకూ తెలివిమీరి పోతున్నాయి. అలసట, శ్రమ, కోపతాపాలేవీ లేకుండా రోజంతా పనిచేయగలవు కాబట్టి మనిషి కూడా వాటికి మరిన్ని హంగులు చేరుస్తున్నాడు. ఈ క్రమంలో బ్యాటరీల్లో ఛార్జీలైపోతే తనంతట తానే వాటిని మార్చుకునే సరికొత్త రోబోను సిద్ధం చేసింది.. యూబీటెక్ కంపెనీ! వాకర్ ఎస్2 అని పిలుస్తున్న ఈ హ్యూమనాయిడ్ రోబోలో రెండు బ్యాటరీలుంటాయి. ఒకదాంట్లో ఛార్జ్ అయిపోతోందని తెలిస్తే చాలు.. ఈ రోబో దగ్గరలో ఏర్పాటు చేసిన బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి ఒకదాని తరువాత ఒకటి తీసేసి ఫుల్ ఛార్జ్ ఉన్నవాటిని అమర్చుకుంటుంది. ఒక బ్యాటరీలో ఛార్జ్ అయిపోతోంది అనగా వాకర్ ఎస్2 బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి తన మొండెం భాగాన్ని సరైన పొజిషన్‌లో ఉంచి చేతుల చివరలో ఉన్న టూల్స్ సాయంతో బ్యాటరీని తొలగించుకుంటుంది. స్టేషన్‌లోని బ్యాటరీని బిగించుకుంటుంది. వాకర్ ఎస్2లోని కెమెరాలు బ్యాటరీపై ఉండే పచ్చటి లైట్ ఆధారంగా ఎంత ఛార్జ్ అయ్యిందో తెలుసుకుంటుందట. అచ్చం మనిషిలాగే రెండు కాళ్లపై నడిచే ఈ వాకర్ ఎస్2 సుమారు 5.6 అడుగుల ఎత్తు ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో దీన్ని ఆఫ్ చేసేందుకు కూడా ఒక బటన్ ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాల కోసం ఇంకొంత కాలం వేచి ఉండాల్సిందే. విద్యుత్తుతో నడిచే వాహనమైనా, ఇతరాలైనా పనిచేయాలంటే కరెంటు ప్లగ్‌కు కనెక్ట్ అయినా అయి ఉండాలి. లేదంటే బ్యాటరీలో ఎంతో కొంత ఛార్జ్ ఉండాలి. ఛార్జింగ్



చేసుకునేందుకు కొంత సమయం పడుతుందన్నది మనకు తెలిసిందే. ఇలా కాకుండా సెకన్లలో బ్యాటరీలను మార్చుకునే వాహనాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌకర్యాన్ని యూబీటెక్ ఇప్పుడు రోబోలకు అందించిందన్నమాట. ఇట్లాంటి రోబోలున్నాయి అనుకోండి.. ఫ్యాక్టరీల్లో కాఫీ, టీ, లంచ్ బ్రేకుల్లాంటివి అస్సలు ఉండవన్నమాట. అంతేకాదు...బ్యాటరీలు మార్చడానికి మనిషి అవసరమూ ఉండదు. ఫ్యాక్టరీల్లో అక్కడక్కడ బ్యాటరీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే సరి. టెస్లా సంస్థకు చెందిన ఆప్టిమస్, టెస్లా బోట్, బోస్టన్ డైనమిక్స్ సిద్ధం చేస్తున్న అట్లాస్, ఫిగర్ ఏఐ రోబోలన్నింటిలో బ్యాటరీలు ఫిక్స్ అయిపోయి ఉంటాయి. ఛార్జ్ అయిపోతే దగ్గరలో ఉండే సాకెట్‌లోకి ప్లగ్ పెట్టి ఛార్జ్ చేసుకోవాలి. ఒక్క అజిలిటీ రోబోటిక్స్ మాత్రమే బ్యాటరీలను మార్చుకునేందుకు అవకాశం కల్పించింది

## 1000 ఏళ్ల చోళ రాజధాని



చోళ సామ్రాజ్యం.. ప్రాచీన భారతదేశంలోని గొప్ప సామ్రాజ్యాల్లో ఒకటి.. దీని రాజధాని గంగైకొండ చోళపురం. తమిళనాడులోని అరియలూరు జిల్లాలో కొల్లిడం నదీ తీరాన ఉంది. ఈ నగరాన్ని భారతీయ బాబిలోనియన్‌గా చరిత్రకారులు ప్రస్తావిస్తారు. క్రీ.శ. 1025లో రాజేంద్ర చోళరాజు–1 నిర్మించిన ఈ నగరానికి ఇప్పుడు వెయ్యేళ్లు. ఈ సందర్భంగా అక్కడ ఈ నెల 23 నుంచి 27 వరకు ప్రత్యేక వేడుకల్ని నిర్వహించనున్నారు. వాటిలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 27న ఈ పురాతన రాజధానికి రానున్నట్లు గంగైకొండ చోళపురం అభివృద్ధి మండలి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. వాస్తవానికి చోళుల రాజధాని తంజావూరు. రాజరాజ చోళుడు–1 (పరిపాలనా కాలం క్రీశ 985–1014) తర్వాత ఆయన కుమారుడు రాజేంద్ర చోళరాజు–1 (క్రీశ 1014–1044) సామ్రాజ్యాన్ని విస్తరించాలని భావించారు. భారీఎత్తున సైన్యాన్ని నియమించుకొని తంజావూరుకు 50 కిలోమీటర్ల దూరంలోని గంగైకొండ చోళపురంలో శిక్షణ ఇచ్చారు. తర్వాత ఉత్తరాది ప్రాంతాలపై దండయాత్రకు సిద్ధమయ్యారు. మార్గంలోని కళింగ, పాల సామ్రాజ్యాలను ఓడించారు. ఓడిన రాజులతో గంగాజలాలను మోయించి తెచ్చి గంగైకొండ చోళపురంలోని 'చోళ గంగం' చెరువులో కలిపారని చెబుతారు. ఈ విజయానికి గుర్తుగా రాజేంద్ర చోళరాజు–1 అదే ప్రాంతాన్ని రాజధానిగా ఎంచుకున్నారు. తంజావూరులో తన తండ్రి హయాంలో నిర్మించిన బృహదీశ్వర ఆలయాన్ని పోలిన మరో శివాలయాన్ని, కోటను ఇక్కడ నిర్మించారు. వాటి నిర్మాణాల్లో గంగాజలాల్ని వాడినట్లు చరిత్రకారులు చెబుతారు. ఈ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకుని చోళరాజులు 256 ఏళ్లపాటు తుంగభద్ర నుంచి ఆంధ్రా సహా దక్షిణ భారతదేశంలోని చాలా ప్రాంతాలను పాలించారు. 11–12 శతాబ్దాల్లో గంగైకొండ చోళపురం గొప్ప రాజధానిగా ఎదిగింది. రాజకీయంగా, వాణిజ్యపరంగా, సాంస్కృతికపరంగా పేరుగాంచింది. 13వ శతాబ్దంలో పాండ్యరాజుల ప్రాబల్యంతో చోళసామ్రాజ్యానికి ముగింపు పడింది. గంగైకొండ చోళపురం చరిత్ర, విశిష్టతలను గుర్తించిన యునెస్కో ఈ ప్రాంతాన్ని వారసత్వ సంపదగా ప్రకటించి పరిరక్షిస్తోంది. ఆనాటి ఆనవాళ్లలో ఆలయం ఒకటే మిగిలింది. ఈ ప్రాంగణంలోనే వెయ్యేళ్ల వేడుక నిర్వహించనున్నారు.

## బ్రిటిష్ ఫైటర్ జెట్ ఎగిరింది!

త్రివేండ్రం

సాంకేతికలోపంతో కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో నెల రోజుల పాటు నిలిచిపోయిన బ్రిటన్‌కు చెందిన అత్యంత అధునాతన ఎఫ్%–%35బీ యుద్ధవిమానం ఎట్టకేలకు స్వదేశానికి పయనమైంది. సరిపడా ఇంధనం లేకపోవడం, అసాధారణ వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ విమానం జూన్ 14వ తేదీన కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండవడం తెలిసిందే. ఆ తర్వాత ఎన్నిసార్లు రిపేర్లుచేసినా మళ్లీ టేకాఫ్ తీసుకోలేక అక్కడే రన్‌వే పైనే చతికిలపడిన విషయం విదితమే. కీలక హైడ్రాలిక్ వ్యవస్థ వైఫల్యంతో యుద్ధవిమానం ఎగరలేకపోయింది. దాన్ని సరిచేయడానికి బ్రిటన్ రాయల్ నేవీ టెక్నీషియన్ల బృందం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. విమానం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) రక్షణలో నాలుగో నంబర్ రన్‌వేపై ఉండిపోయింది. హైడ్రాలిక్ వ్యవస్థ వైఫల్యం కారణంగా చివరకు ఈ యుద్ధవిమానం రెక్కలను జాగ్రత్తగా విడదీసి అత్యంత భారీ సరకు రవాణా సైనిక విమానంలో బ్రిటన్‌కు తరలించనున్నట్లు మొదట్లో వార్తలొచ్చాయి. అయితే చివరి ప్రయత్నంగాబ్రిటన్ నుంచి ప్రత్యేకంగా 40 మంది బ్రిటిష్ ఇంజనీర్లు, నిపుణుల బృందం తిరువనంతపురం విచ్చేసింది.

రిపేర్ల కోసం ఎట్టకేలకు యుద్ధ విమానాన్ని రన్‌వే మీద నుంచి హ్యాంగర్‌కు తరలించారు. జూలై ఆరో తేదీన ఎయిర్‌బస్ ఎ400ఎమ్ అట్లాస్ విమానంలో కొత్త విడిభాగాలు, అధునాతన పరికరాలతో రాయల్ ఎయిర్ ఫోర్స్ బృందం రాకతో పరిస్థితులు మారిపోయాయి. ఫైటర్ జెట్‌కు చకచకా మరమ్మతు చేశారు. లాక్‌హీడ్ మార్టిన్ రక్షణరంగ తయారీసంస్థ అభివృద్ధిచేసిన ఈ ఎఫ్–35బీ.. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన, ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి. దీని ధర దాదాపు రూ.950 కోట్లు. అత్యవసర పరిస్థితుల్లో నిట్టనిలువుగా ల్యాండింగ్ కావడం ఈ విమానం ప్రత్యేకత. ఇది నాటో వైమానిక శక్తికి మూలస్తంభం లాంటిదని చెప్పొచ్చు.

## ఓటర్ల జాబితాపై స్తంభించిన పార్లమెంటు

దిల్లీ



ఎన్నికలకు ముందు బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) పార్లమెంటు ఉభయసభల్ని మంగళవారం స్తంభింపజేసింది. దీనిపై చర్చ చేపట్టాల్సిందేనని విపక్షాలు గట్టిగా డిమాండ్ చేసి, సభల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా అడ్డుకున్నాయి. చర్చ జరగాలని ఒకపక్క కోరుతూ మరోపక్క సభకు అంతరాయం కలిగించడం విపక్షాల ద్వంద్వవైఖరిని చాటుతోందని ప్రభుత్వం వ్యాఖ్యానించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఉభయసభలూ బుధవారానికి వాయిదాపడ్డాయి. మధ్యాహ్న భోజన విరామంలోపే లోక్‌సభ రెండుసార్లు స్వల్ప విరామాలతో వాయిదా పడింది. మూడోసారి సమావేశమైనప్పుడూ ఇదే పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యులు స్పీకర్ స్థానం వద్ద బైఠాయించారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వైఖరిని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. "ఆపరేషన్ సిందూర్‌పై తొలుత చర్చ చేపట్టాలని సభా వ్యవహారాల సంఘం సమావేశంలో అంగీకారం కుదిరింది. నిబంధనలకు విరుద్ధంగా నినాద ఫలకాలతో సభకు రావడం తగదు. చర్చకు సిద్ధమేనని ప్రభుత్వం చెబుతున్నా సభను అడ్డుకోవడం ఏమిటి? ఈ ద్వంద్వ ప్రమాణాలు తప్పు. రగడ సృష్టించి పార్లమెంటు సమయాన్ని వృథా చేస్తున్నారు" అని మండిపడ్డారు. నినాదాలు, నినాద ఫలకాల ప్రదర్శనలు సభ గౌరవాన్ని దిగజారుస్తున్నాయని స్పీకర్ ఓంబిర్లా చెప్పారు.

**రాజ్యసభకు అధ్యక్షత వహించిన హరివంశ్**

బిహార్ ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై రాజ్యసభలోనూ విపక్షాలు గళమెత్తాయి. ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని డిమాండ్ చేశాయి. ఎస్ఐఆర్‌పై 12మంది సభ్యులు వాయిదా తీర్మాన నోటీసులు ఇచ్చారు. దానిని అనుమతించాలని పట్టుబట్టారు. మధ్యాహ్నంలోపు రెండుసార్లు సభ వాయిదాపడింది. మధ్యాహ్నం రెండు గంటలకు మూడోసారి సమావేశమై నిమిషాల్లోనే మరుసటిరోజుకు వాయిదాపడింది. తర్వాత పార్లమెంటు ప్రాంగణంలో మకరద్వారం వద్ద విపక్షాలు నిరసన ప్రదర్శన నిర్వహించి నినాదాలిచ్చాయి. చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభాధ్యక్ష స్థానంలో ఆశీనులయ్యారు.

# గత తరాల తీపి గుర్తులు రేడియో

ఒకనాడు రేడియో అనేది గోడకు వేలాడే గడియారంలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. అది కేవలం ఓ సమాచార సాధనం కాదు... అది ప్రతి ఇంటికి ఓ సభ్యుడు, ప్రతి మనసుకు ఓ మిత్రుడు, ప్రతి ఉదయానికి ఓ ఆరాధన. రేడియో అంటే ఓ గొంతు మాత్రమే కాదు – అది ఓ ఊపిరి, ఓ అనుబంధం. పల్లె నుంచి పట్టణం దాకా, బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు, ప్రతి వయస్సు వారికీ రేడియో ఒక్క అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లో తేలికగా చెప్పలేం. అది ఒక తేట గీతంలా గుండె గదుల్లోనూ, నొప్పి నిండిన నిశ్శబ్దాల్లోనూ హత్తుకుంటూ ఉంటుంది. తెల్లవారిన వెంటనే ' ఆకాశవాణి" అనే శబ్దంతో ప్రారంభమయ్యే రేడియో స్వరం %–% అది వినగానే మస్తిష్కం తేలిక పడేది. మునుపటి రోజుల్లో ఆ శబ్దం వినగానే ఇంటిలో ఉన్న వారంతా ఒక ప్రశాంత వాతావరణంలో తమ నిత్య పనులు ప్రారంభించేవారు. విందు వినోదాల వేదికగా, విజ్ఞాన వికాస మార్గంగా, ఆధ్యాత్మిక శాంతి సంకేతంగా ఈ మాధ్యమం ఆవిర్భవించింది. ప్రతి రోజు ఉదయం ఆరున్నర గంటల సమయంలో ప్రసారమయ్యే "సుప్రభాతం", "భక్తి రసార్చన", "వేద పారాయణం", "తిరుమల దర్శనం" వంటి కార్యక్రమాలు భక్తి భావంతో సజీవంగా మారేవి. ఆ స్వరాల తాకిడితో ఇంటి వాతావరణం పరిశుభ్ర మయిన అనుభూతి. పల్లె వాడల్లో , నగర వీధుల్లో ఆ స్వరాల పరిమళం వినిపించేది. ఉదయం "చక్కని మంచి మాట" అనే కార్యక్రమం ప్రసారమయ్యేది. మనోధైర్యం, జీవన సత్యాలు, నైతిక విలువల్ని స్పృశించే ఆ స్వల్ప ప్రసంగాలు గుండెకు ఓ వెలుగు. ఒక్కొక్క మాట ఒక్కొక్క జీవన సూక్తిలా మారేది. ఆ తరువాత "ఉదయ వాణి" అనే ముఖ్యమైన కార్యక్రమం – ఇందులో వార్తలు, రైతుల సమాచారం, మార్కెట్ ధరలు, ఆరోగ్య సలహాలు, జానపద గీతాలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు వినిపించేవి. దీనివల్ల ప్రభుత్వం చెప్పేది నేరుగా ప్రజల చెవుల్లోకి వెళ్లేది. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శ్రవణ వేదిక. ఆదివారం ఉదయాలు మరింత ప్రత్యేకమైనవి. "వినోద వీణ", "ఆనంద సందేశం", "అనురాగ గీతాలు", "జానపద పరిమళం", "భక్తి మంజరి", "ఆరోగ్య భారత్" వంటి కార్యక్రమాలు కుటుంబ సమేతంగా విందులా వినేలా చేసేవి. రేడియో చుట్టూ కూర్చుని తిండి తింటూ వినడం ఒక పండుగ అనుభూతి. ముఖ్యంగా "ఆనంద సందేశం" కార్యక్రమంలో ప్రముఖులు తమ సందేశాలను అందిస్తూ, పాటల ఎంపికతో శ్రోతల హృదయాలను అలరించేది. సాయంత్రాలు, రాత్రిళ్లకు "చిత్ర లహరి", "సినిమా గాసిప్", "వినోదాల వనమాలి", "సంగీత సరితా", "రసరంజని" వంటివి సంగీత ప్రియులకు ఊహకు అందని ఆనందాన్ని ఇచ్చేవి. పాటల మధ్య వ్యాఖ్యాత గళం వినడం కూడా పాటలకంటే మించి మధురంగా అనిపించేది."సంగీత సరితా" అనే కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సంగీతానికి అను బంధంగా రాగాలు, తాళాలు, కళాకారుల పరిచయాలు విని పించేవి. "హరిదాసుల పద్యాలాపన", "భగవద్గీత ప్రవచనా లు", "వేదార్థ సందేశం" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారుఝామున మనసును చల్లార్చేవి. అంతే కాదు, "పల్లె బాట" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రజల సమస్యలు, పథకాలు, పరిష్కారాలను పరిచయం చేస్తూ, గ్రామ జీవితానికి ఓ భాష్యం లాగా వినిపించేది. వ్యవసాయం, నీటి నిర్వహణ, పేదరిక నిర్మూలన, పాడి పంటలు, బావ గారి కబుర్లు వంటి అంశాలను గ్రామీణ శ్రోతలకు చేరువ చేసింది.బాలానందం చిన్నారులకు కథలు, పద్యాలు, శ్లోకాలు, పాటల ద్వారా విజ్ఞానం అందించేది. చిన్నారుల గొంతుకలలో వచ్చే పద్యాలాపనలు మన గుండె తంతులను తాకేవి. "యువ వాణి" వయోజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా విశేషాలు, జీవిత మార్గదర్శకాలను అందించేది. "ప్రశ్నోత్తర ప్రాంగణం" విద్యార్థుల చక్కటి ప్ర యోజనాల కోసం రూపొం దించ బడిన గొప్ప కార్యక్రమం. రాత్రిళ్ళకు "నలుగురితో కలసి" అనే ప్రజా సంబంధ కార్యక్ర˘మం ప్రసారమయ్యేది. ప్రజల ఫోన్లు స్వీకరించి, అధికారుల సమక్షంలో వారి సమస్యలు చర్చించేవారు. ఇది ప్రజల సమ స్యలు నేరుగా ప్రభుత్వానికి వినిపించే వేదికగా నిలిచింది. రేడియో నాటకాలు అంటే వినిపించే పాత్రల గొంతులనే కాక, మన ఊహాశక్తిని శ్రద్ధగా కదిలించే అనుభూతి. "పరమార్థ గురువు", "విచిత్ర వివాహం", "నవరసాల పల్లకీ", "కనకదుర్గ కథలు", "తెరపైకి మళ్లిన భూతం" వంటి శబ్ద నాటకాలు ఊహకు రెక్కలుగా మారి వినిపించేవి. ట్యూనింగ్ చేయడం, యాంటెన్నా తిప్పడం, రేడియో ట్యూబులు వేడెక్కినవా చూడడం, స్పీకర్ నుంచి వచ్చే ఓ స్వరం కోసం పరితపించడం – ఇవన్నీ ఒక తరం అనుభవించిన మధుర క్షణాలు. పల్లెలో తపాలా కార్యాలయం వద్ద, పంచాయతీ కార్యాలయం ఎదురుగా పెద్ద స్పీకర్ల ద్వారా ప్రసారాలు వినిపించేవి. అక్కడే ప్రజలు కూర్చుని వార్తలు వింటూ రాజకీయ చర్చలు జరుపుకునే వేదికగా మలుచుకునే వారు. టీ హొటల్స్ దగ్గర "ఆకాశవాణి వార్తలు" వినిపించేవి – అదే చర్చలకు కేంద్ర బిందువు. ఆకాశవాణి అనేది ఒక సాధారణ ప్రసార సంస్థ కాదు. అది సంస్కృతి ప్రసారిణి. అది తల్లి వాక్యం, తండ్రి ఆదేశం, స్నేహితుడి సరదా మాట, గురువు సందేశం అన్నీ కలిసిన గొంతుక. మన బాల్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని శ్రవణ పరంగా మలచిన అపురూప ఆణిముత్యం. ఈ డిజిటల్ యుగంలో పాడ్‌కాస్ట్‌లు, ఓటీపీ లు వచ్చినా – " ఆకాశవాణి" అన్న వాక్యం వినిపించగానే గుండె కొట్టుకునే స్పందన ఇప్పటికీ ఉంటుంది. ఆ గళం వెనక ఉన్న నిబద్ధత, ఆ కార్యక్రమాల వెనక ఉన్న సామూహిక బాధ్యత, ఆ పాటల వెనక ఉన్న భావోద్వేగాలు – ఇవన్నీ కలిస్తే రేడియో అనుభవం దైవికంగా మారుతుంది. ఓ గళం కూడా మన జీవితాలను మార్చగలదని, ఓ శబ్ద తరంగం కూడా సమాజాన్ని స్పృశించగలదని ...గత తరం, నేటి తరాలకు చెబుతుండాలి. ఆకాశవాణి గళం – అది వినిపించిన ప్రతీసారి మన హృదయాల అలలపై తృప్తి గీతంలా ఊసులేస్తుంది. ఈ గళానికి, ఈ అనుబంధానికి, ఈ జ్ఞాపకానికి మన హృదయ పూర్వక కృతజ్ఞతలు.




# భారత మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపకం దేశీయ కార్మిక శక్తి సంఘటితం

జూలై 23వ తేదీ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఈ రోజే 1955లో ఢిల్లీలో డాక్టర్ దత్తోపంత్ థేంగడీ ఆధ్వర్యంలో భారత మజ్దూర్ సంఘ్ స్థాపించ బడింది. సంఘం స్థాపనకు ప్రధాన ప్రేరకులు దత్తోపంత్ ఠేంగడి. ఆయన ఒక గొప్ప తత్త్వవేత్త, సంఘ్ సిద్ధాంత వేత్త మాత్రమే కాక, దేశ భవిష్యత్తును కార్మికుల ద్వారా మలిచేందుకు కృషి చేసిన దార్శనికుడు. ఆయన నేతృత్వంలో జూలై 23, 1955న భోపాల్‌లో భారత మజ్దూర్ సంఘ్ కు శ్రీకారం చుట్ట బడింది. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థ, స్వదేశీ పరిశ్రమల ఎదుగుదలకు కేంద్ర బిందువుగా రూపుదిద్దుకుంది. స్వతంత్ర భారతంలో కార్మిక ఉద్యమాలు ఎక్కువగా కమ్యూనిస్టు భావజాలం ఆధారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పూర్తిగా భిన్నమైన దృక్కోణంతో – దేశభక్తి, ధర్మపరమైన శ్రామిక న్యాయ బద్ధత, ఆధ్యాత్మికతతో కూడిన దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా స్టాపించ బడింది. హిందూ ధార్మిక పంథాలకు లోనైన సామాజిక దృక్కోణంతో కూడిన బీఎంఎస్ ఒక ప్రత్యామ్నాయ కార్మిక ఉద్యమంగా ప్రారంభమైంది. డాక్టర్ థేంగడీ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత అనుబంధంతో ఉన్నప్పటికీ, బీఎంఎస్‌ను రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా నడిపించాడు. బీఎంఎస్ కేవలం పారిశ్రామిక కార్మికులకే కాదు, వ్యవసాయ కూలీలు, అంగన్ వాడీ కార్యకర్తలు, గిరిజన శ్రామికులు, నిరుద్యోగ యువత, అసంఘటిత రంగ ఉద్యోగులు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాల కార్మికుల వరకు విస్తరించిన ఒక సమగ్ర శ్రామిక వేదికగా ఎదిగింది. ఇది ఏ రాజకీయ పార్టీకీ అనుబంధంగా లేదు. ఇది రాజకీయాలకు దూరంగా ఉంటూ, స్వేచ్ఛతో పని చేసే అతిపెద్ద స్వతంత్ర కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. అనేక సందర్భాల్లో నియంత్రిత సంస్కరణలు, మోదీ ప్రభుత్వ కార్మిక కోడ్ బిల్లులపై విమర్శలు, కార్మిక హక్కుల పరిరక్షణలో పోరాట ధోరణి – బి ఎం ఎస్ కార్యకలాపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ అభివృద్ధి తదితర అంశాలలో ఈ సంఘం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. దేశవ్యాప్తంగా ఒకటిన్నర కోట్ల పైగా సభ్యత్వం కలిగి ఉన్న సంఘం – వ్యవసాయ కార్మికులు, ఆటో, ట్రాన్స్‌పోర్ట్, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఉద్యోగులు, నిర్మాణ రంగ కార్మికులు వంటి అనేక వర్గాలలో శ్రామికుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోంది. భారత మజ్దూర్ సంఘ్ వ్యాపకత గణాంక పరంగా పరిశీలిస్తే, 2024 నాటికి ఇది 1.71 కోట్ల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా నిలిచింది. ఇది దేశం లోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, పదివేలకు పైగా యూనియన్లను కలిగి ఉంది. నేషనల్ ట్రేడ్ యూనియన్ ఇంటర్ ఫెడరేషన్‌లో ఇది అనుబంధ సభ్య సంఘంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ కార్మిక సంఘటితాలుగా పేరుగాంచిన వామపక్ష ప్రభావిత సంఘాల కన్నా భిన్నమైన మార్గాన్ని అనుసరించింది. స్వదేశీ ఆర్థిక దృక్కోణం, శ్రామికుడికి మానవ గౌరవం, కుటుంబ విలువలు, ఆధ్యాత్మికత మీద ఆధారపడిన సంఘర్షణాత్మక కార్యక్రమాలు బీఎంఎస్ ప్రత్యేకతగా నిలిచాయి.బీఎంఎస్ కార్యకలాపాల పూర్వాపరాలు విశ్లేషిస్తే, ఇది 1970లలో ఎమర్జెన్సీ సమయం లో వ్యతిరేక స్వరంగా నిలబడిన ఘట్టం ముఖ్యమైనది. కార్మిక హక్కులను కాదని పెట్టే ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాట ధోరణితో స్పందించింది. 1991 తర్వాత నూతన ఆర్థిక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేసింది. లైబరలైజేషన్, ప్రైవటైజేషన్, గ్లోబలైజేషన్ అనే ఎల్ పి జి విధానాలు దేశీయ పరిశ్రమలను నాశనం చేస్తున్నాయని, అసంఘటిత రంగాల ఉద్యోగులను అసురక్షిత స్థితి లోకి నెట్టుతున్నాయని బీఎంఎస్ స్పష్టంగా నిరసన తెలియ జేసింది. అప్పటి నుండి నేటి వరకు కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వాలతో చర్చలు జరిపే, అప్పుడప్పుడు ఆందోళనలకు దిగే బీఎంఎస్ తన ప్రజాస్వామిక పోరాట పద్ధతిని నిరంతరంగా ప్రదర్శిస్తోంది. డాక్టర్ దత్తోపంత్ థేంగడీ రచనలు, ఆలోచనలు, 'శ్రామిక సమాజ్' సిద్ధాంతం




ఆధారంగా బీఎంఎస్ మౌలిక సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. ఆయన చెప్పిన 'రాష్ట్రాధిష్ఠిత ఉద్యమం కాదు – సమాజాధిష్ఠిత ఉద్యమం కావాలి' అనే వాఖ్యానికి అనుగుణంగా బీఎంఎస్ కార్యాచరణ సాగింది. కార్మికుడికి కేవలం జీతం, ఉద్యోగ భద్రత కల్పించడమే కాదు %–% అతడి ఆత్మ గౌరవాన్ని, కుటుంబ స్థిరతను, సామాజిక విలువలను కాపాడటం కూడా ముఖ్యమన్నది బీఎంఎస్ సిద్ధాంతం. బీఎంఎస్ కార్యచరణలో భాగంగా కార్మికులకు అవగాహన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సహాయం వంటి అనేక రంగాల్లో విస్తరించిన సేవలు అందిస్తున్నది. ప్రతి సంవత్సరం జూలై 23న నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం ద్వారా బీఎంఎస్ తన చరిత్రను స్మరించుకుంటూ, సంస్థ స్థాపకుని త్యాగాలను గుర్తు చేసుకుంటూ శ్రామిక శక్తికి నూతన ఉత్సాహాన్ని పంచుతుంది. ఆ రోజు దేశ వ్యాప్తంగా కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ, శ్రద్ధాంజలి సభలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక సంఘటనా కార్యక్రమం మాత్రమే కాకుండా శ్రామిక చైతన్యానికి నూతన సంకేతంగా మారింది. బీఎంఎస్ కేవలం గత ఘట్టాలను గర్వంగా చెప్పుకునే ఉద్యమంగా కాదు – ప్రస్తుతం పెరుగుతున్న కార్మిక విపత్తులను గమనించి, నిరంతరం స్పందించే ఒక శక్తివంతమైన శ్రామిక వేదిక. నూతన కార్మిక కోడ్ చట్టాలు, ఇ ఎస్ ఐ, ఇ పి ఎఫ్, ఉచిత ఆరోగ్య సేవలు, కనీస వేతనాలు, పింఛన్ విధానాల మార్పుల్లో బీఎంఎస్ జోక్యం ప్రత్యేకంగా నిలిచింది. కార్మికుల పక్షాన నిఖార్సయిన వాదనలు చేస్తూ, ప్రభుత్వాలను ఒప్పించి అనేక రకాల ప్రయోజనాలు సాధించింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ స్థాపన దినోత్సవం అంటే కేవలం ఒక జ్ఞాపకార్థ దినమే కాదు – అది శ్రమ జీవుల గౌరవానికి, సమాజ నిర్మాణానికి, శ్రామికుల హక్కుల పరిరక్షణకు అంకితమైన ఉద్యమ ఆవిర్భావ దినం. శ్రమించే వాడు సృష్టికర్త అనే తత్త్వంతో దేశాభివృద్ధికి దోహదపడే ప్రతి కార్మికుని శక్తిని మేల్కొలిపే శక్తిగా బీఎంఎస్ ఉద్యమం నిలుస్తోంది. ఇది నిజంగా శ్రామిక సమాజానికి ఒక సాంస్కృతిక ప్రేరణా శక్తిగా మారిన సంఘటిత పథం.

# విద్యావకాశాల కల్పనలో వివక్షా?

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతోపాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బిసి, ఎస్సి, ఎస్టి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేదకుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్టంలోనే కొన్నిప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది. ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రంబీ పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందిబీ స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుందిబీ చర్చలు, మేధోమథనంద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుందిబీ స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, దానిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మంజూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్లకాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అధికారులకు ఆదేశాలు జారీచేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మం లో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లాపట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పిజి కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# వరద నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి - అందోజు శంకరాచారి





**సంస్థాన్ నారాయణపురం, జూలై 22( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగామ గ్రామ పరిధిలో ఆరేగూడెం గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మల్లేరు కుంట నిండడం వలన పట్టా భూములలోకి నీరు చేరి దాదాపు 30 ఎకరాలలో పత్తి పంట మునిగిపోయింది.మంగళవారం మండల వ్యవసాయ అధికారిని వర్షిత,విస్తరణ అధికారిని అనురాధ లతో కలిసి బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరాచారి స్తానిక రైతులతో కలిసి మునిగిన పత్తి పంటను పరిశీలించారు. భూమి దున్నకాలు,విత్తనాలు, అడుగు మందు లకు కలిపి ఎకరాకు పదివేలపైగా పెట్టుబడి పెట్టామని రైతులు వంగూరి శ్రీనివాసులు,ప్రభు, దామోదర్,వంగూరి మల్లేష్,శంకర్, నరసింహ,జోకు లింగస్వామి,వలని రమేష్ విలపించారు.అకాల వర్షంతో మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఉన్నతాధి కారుల దృష్టికి తెలియజేసి సాయం అందేలా చూస్తామని హామీనిచ్చారు. ఈ రైతు భరోసా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్ గడ్డంపెంటయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, మండల యువనాయకులు గడ్డం నరేష్,ముత్యాలు, బచ్చనబోయిన యాదయ్య,వంగూరి మల్లేష్ సుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముస్తాబవుతున్న పి.ఆర్.జి ఫంక్షన్ హాల్

**బీబీనగర్, జూలై 22( ప్రభాత సూర్య):** 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు విచ్చేయుచున్న ప్రతినిధులకు, సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ ముస్తాబ్ అవుతున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలియజేశారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను నాయకత్వం తో కలిసి నర్సింహ పరిశీలన చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు వేలాద ఎకరాల భూములను పంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలను నేటికీ కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో 80 కేంద్రాలకు పైగా లక్షలాదిమంది గుడిసెలు వేసుకొని ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు



కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రాల్లోని పేదలకు అమలు చేయాలని, ఉపాధికి నిధులు కేటాయించి పథకానికి రక్షణ కల్పించాలనే ఉద్యమాలు కూడా కొనసాగిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో కూలీలు, పేదలు నివసిస్తున్న వాడల అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ప్రధానంగా ఉపాధి హామీ పథకం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి, రాష్ట్రంలో మిగులు భూముల పంపకం, కనీస వేతనాలు జీవో అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి చర్చించి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలను చేపట్టేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, రైతు సంఘం మండల నాయకులు రేస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శైలజ రామయ్యర్ కు వినతిపత్రం అందజేత

**-జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా...**

**-లక్ష రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలి...**

**-చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. గంజి మురళీధర్**

**చౌటుప్పల్.జులై 22. ప్రభాత సూర్య:** ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా,లక్ష రుణమాఫీ, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు లేకుండా అందించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున నేతన్న భరోసా, చేనేత రుణమాఫి పథకాల అమలుకై చౌటుప్పల్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన ప్రిన్సిపాల్ సెక్రెటరీ, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ కి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నేసిన బట్టలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు.చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,



ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా,చేనేత రుణమాఫి, ఏలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేసి, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముషం నరహరి, వర్కల చంద్రశేఖర్, గణేష్, కర్ణాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం కామ్రేడ్ అచ్యుతనందన్ కీ నివాళులు అర్పించిన సీపీఎం బాలానగర్ మండల కమిటీ

**కూకట్ పల్లి, జులై 22 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ బస్తీ లో కామ్రేడ్ అచ్యుతనందన్ కీ సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఏ. విజయ నివాళులర్పించారు. సందర్భంగా బాలనగర్ మండల కమిటీ సభ్యులు విజయ మాట్లాడుతూ దేశం లో



పేద ప్రజల కోసం 17సం. లోనే ప్రజా పోరాటాలలో కీ వచ్చిన మహా మనిషి కామ్రేడ్ అచ్యుతనందన్ కేరళ రాష్ట్ర నికి ముఖ్యమంత్రి గా ఉంటూ పేద ప్రజలకు అనుకూలమైన సంస్కరణ లు తీసుకువచ్చాడు. ఏడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన మహానాయకుడు చిన్న కార్యకర్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులకు ఎదిగిన నాయకులు అయన 101సం. లు జీవితంలో అతని జీవితం మొత్తం చనిపోయేవరకు ఎర్ర జెండా కోసం నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంజలీ, బస్తి ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ తలుపులమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

**కూకట్ పల్లి, జులై 22 (ప్రభాత సూర్య) :** శ్రీ తలుపులమ్మ తల్లి ఆశీస్సులు కూకట్ పల్లి డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టిముక్కల వెంకటేశ్వరరావు



అన్నారు. ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని అవీబీ పురం లోని శ్రీ తలుపులమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## చౌటుప్పల్ మండలానికి త్రాగు,సాగునీరు అందించాలి

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**




**చౌటుప్పల్.జులై 22. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలానికి త్రాగు సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి మండల ప్రజలకు త్రాగు,సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.మంగళవారం చౌటుప్పల్ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో పైలాన్ ఏర్పాటు చేసిన మండలంలో పైప్ లైన్ వేయలేదన్నారు. 2011 సంవత్సరంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 30,000 జనాభాను దృష్టిలో పెట్టుకొని అప్పుడు నేటి కేటాయింపు చేశారన్నారు. ఇప్పుడు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఒక లక్ష జనాభా ఉందని ఈ జనాభా ప్రకారం నీటిని సరఫరా చేయాలని కోరారు.అదేవిధంగా చౌటుప్పల్ మండలంలో పిలాయిపల్లి కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతున్న, లక్కారం,తంగడిపల్లి, మల్కాపురం,నాగారం, పీపల్ పహాడ్,కైతాపురం. చెరువులకు నీరు మళ్ళించే డిండి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి ఈ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, బదుల సుధాకర్, రోండీ నరసింహ, కొండూరు వెంకటేష్, నీలం బిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ, దాసరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు- యండి రహీం షరీఫ్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 22( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పని చేయటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గురించి పెదప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి పూర్తి స్థాయిలో ప్రచారం చేయలి అన్నారు. ముఖ్యంగా



మహిళలకు ఉచిత బస్ ప్రయాణం రైతులకు రైతు భరోసా,రుణమాఫీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ, పది లక్షలకు పెంపు ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్,రైతులకు పండించిన వారి పంటకు మద్దతు ధర.క్వింటాలుకు500 బోనస్,వ్యవసాయానికి, ఉచిత విద్యుత్, వంట గ్యాస్, సిలిండర్ కు.500 సబ్సిడీ ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా పాలన అంటే ఏమిటో చేసి చూపిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో విసృతంగా ప్రతి గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న మన ప ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు ప్రచారం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసిలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి అన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి- దొంతగొని అమరేందర్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 22( ప్రభాత సూర్య):** నేడు జరగబోయే విద్యార్థి సంఘాల బందు పిలుపు విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడి అరికట్టలను డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునియ్యడం జరిగింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం



తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి యువజన సంఘాలు పోరాటాలు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వహిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే విద్యారంగం కనుమరుగుపడి పోతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల మౌలిక వసతులు కల్పించాలని నిధులు కేటాయించాలని కోరారు. బెస్ట్ అమాయింట్మెంట్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల జీతాలు ఆగడం లేదు, కానీ విద్యార్థుల స్కాలర్షిప్,ఫీజు రీమిక్స్ మాత్రం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆపుతున్నాయని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి ఈ యొక్క ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో సెక్రటేరియట్ ముట్టడికైనా అసెంబ్లి ముట్టడి కైనా వెనకాడమని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం ..

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, జులై 22 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి భద్రత కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపెర్వైసోర్ మనోహర్ రెడ్డి, ఎస్ ఆర్ పి నర్సింగ్ రావు, ఎస్ ఎఫ్ ఏ పండు నాయక్, భోళా శంకర్, నాగనూరి మహేష్ తోపాటు నాయకులు ఎలిజాల యాదగిరి, మొహమ్మద్ బాబా, సఫాయి కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వాలా హరీష్ రావు జన్మదిన వేడుకలు.



**శేరిలింగంపల్లి, ప్రభాత సూర్య :** హఫీజ్ పెట్ డివిజన్ బి ఆర్ ఎస్ గౌరవ అధ్యక్షుడు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు జన్మదిన సందర్భం ను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం వాసులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున వారి జన్మదిన సందర్భంగా శాలువాలతో సత్కరించి, పూల బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని చేసుకోవాలని మనస్ఫూర్తిగా అభిషిస్తున్నాము అని నిస్వార్థ సేవలు అందిస్తున్న మీ బాటలో మేమంతా పయనిస్తూ మీలాగే ప్రజల సేవ చేసుకుంటూ మీలాగా అంచెలంచెలు ఎదగాలని కోరుకుంటూ మరొకసారి వాలా హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లికార్జున, హరీష్, నిఖిల్, సాయి, అలీషాన్ తదితరులు పాలుగోన్నారు.

## కన్నుల పండుగగా మియాపూర్ విలేజ్ దుర్గామాత ఫలహారం బండి ఊరేగింపు...



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : మియాపూర్ విలేజ్ దుర్గా మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుల అద్వర్యంలో అమ్మ వారి పలహారము బండి కార్యక్రమంలో భక్త మహాశయులు, మహిళలు, యువత సమ్మిళితం తో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు గోపాల్ ముదిరాజ్ ఎ. శంకర్ గౌడ్ ,మహేందర్ ముదిరాజ్ తాంద్ర రామ చందర్ గౌడ్ , వెంకటేష్ గౌడ్, దోర్నాల రవి గౌడ్, సురేష్ ముదిరాజ్, వడ్డే హనుమంతు, ఓంకార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మసీదుబండ లో మారబోయిన సంపత్ యాదవ్ సంతాప సభ..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మారబోయిన సంపత్ యాదవ్ సంతాప సభ కార్యక్రమం ను నిర్వహించారు. బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు ముందుగా సంపత్ యాదవ్ ఆకస్మిక మృతిపట్ల సంతాప సందేశం తెలుపుతూ వారి ఆత్మకుశాంతి చేకూరాలని సభ్యులు ఒక రెండు నిమిషాలు ఆత్మ శాంతి కోసం పార్టీ కార్యకర్తలతో కలసి మౌనం పాటించారు.అనంతరం సీనియర్ నాయకుడు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం సంపత్ యాదవ్ చాలా కష్టపడ్డాడు, వారికి ఊహ తెలిసినప్పటినుండి బి ఆర్ ఎస్ పార్టీ కోసమే శ్రమించాడు, ప్రతి ఉద్యమంలో, ముందుండి నడిపేవాడు బి ఆర్ ఎస్ బాపు అయిన కేసీఆర్ కి వీరాభిమాని అతను హఠాత్తుగా మరణించడం చాలా బాధాకరంగా ఉంది. చాలా చిన్నతనంలోనే అతను చనిపోవడం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు. అతను మాలో ఒక్కడిలో ఉండేవాడు ఇప్పుడు లేడు అనుకోవడం కూడా చాలా బాధ గా ఉంది. పార్టీ కోసం అతను ఎంత కష్టపడ్డాడో మా పార్టీలోని సభ్యులకు మాత్రమే తెలుసు బయట ఉన్న ప్రజలకు కూడా తెలుసు అని. సంపత్ లేని లోటు ఎవరు తీర్చలేదని ఈ సభ సందర్భంగా తెలియ జేశారు. సంపత్ యాదవ్ ఆత్మకు శాంతికూర్చాలని ఆ భగవంతుని వేడుకోవడం జరుగుతుంది. సభ్యులు ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.

## బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్ :** బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం తెలుగు యూనివర్సిటీ వద్ద కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని చెప్పుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత.తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

## మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరీ చేయిచుకుంటున్న ఏనిమిది మంది నిందితులను అరెస్టు చేసిన నల్గొండ జిల్లా పోలీస్

మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవు.

జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ ఐపీఎస్




**నల్గొండ జూలై 22 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత కొంత కాలంగా కృష్ణ నది పరివాహక ప్రాంతంలో కొందరు చేపల వ్యాపారం చేసే వ్యక్తులు అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, బీహార్, ఒడిషా రాష్ట్రాల నుండి వ్యక్తులను రవాణా చేసుకొని వారితో వెట్టి చాకిరి చేయించుకుని ఎలాంటి జీతాలు ఇవ్వకుండా వాళ్లను భయానికి గురి చేస్తూ పని సమయ వేళలు పాటించకుండా ఆదిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వారితో చేపలు పట్టిస్తూ వెట్టి చాకిరి చేపించుకుంటున్న వ్యక్తుల చెరనుండి , దేవరకొండ సబ్ డివిజన్ పరిధి లో 32 కార్మికులు, నలుగురు, బాలకార్మికులు, మొత్తం 36 మంది వెట్టిచాకిరి బాధితులను జిల్లా పోలీసు,రెవెన్యూ,చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇతర అధికారులు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి నది పరిపాక ప్రాంతంలోని వ్యక్తులను గుర్తించి రెస్క్యూ చేసి వెట్టి చాకిరి చేయించుకుంటున్న నిందితులను అరెస్ట్ చేయడం జరిగినది. ఎవరైనా బాల బాలికలను పనిలో పెట్టుకున్న చిన్న పిల్లలతో వెట్టి చాకిరీ చేయించుకున్న చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరినారు. ఇట్టి ఆపరేషన్ ను దేవరకొండ ఎ ఎస్పి మౌనిక పర్యవేక్షణలో డిండి, కొండమల్లేపల్లి సిఐ లు మరియు గుడిపల్లి, నేరేడు గుమ్ము , గుర్రంపోడ్ ఎస్సై గార్లు రెవెన్యూ, చైల్డ్ కేర్, చైల్డ్ లైన్, సిడబ్ల్యుసి బృందం మరియు నేరేడుగొమ్ము పోలీసు స్టేషన్ సిబ్బంది పి.మహేశ్, ఆర్.రాజు, వి.పి.ఓ ప్రశాంత్, వై.నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు



**తుర్కయంజాల్,జూలై 22, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలోని సర్వేనెంబర్ 488లో తాతముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములు తమకే దక్కాలని స్థానికులు ఆందోళన చేపట్టారు. కొందరు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ కాగితాలు సృష్టించి తమ భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. మంగళవారం సర్వే నెంబర్ 488లోని భూమిలో పట్టాదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీలం తులసయ్య అనే వ్యక్తిపై ఉన్న 2.1 ఎకరాల భూమిలో 1.14 గుంటల భూమిని గతంలో తమ కుటుంబీకులు అమ్ముకున్నారని, మిగతా 27గుంటల భూమి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దీనికి నకిలీ పత్రాలు సృష్టించి రియల్ ఎస్టేట్ సంస్థ పేరుతో అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. చదువురాని తమ పెద్దల నుంచి తెల్లకాగితంపై సంతకాలు తీసుకొని భూమిని ఓ రియల్ ఎస్టేట్ సంస్థపైకి మార్చారని ఆరోపించారు. తాము కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో దగ్గర ఫిర్యాదులు చేస్తే, దిగివచ్చి సెటిల్‌మెంట్లకు వచ్చారని గుర్తు చేశారు. కాగా, కొన్నాళ్లుగా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమిపై మేం కబ్జాకు వెళ్తే పోలీసులతో కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు.సదరు రియల్ ఎస్టేట్ సంస్థ ఇచ్చిన హామీ మేరకు మా భూములు మాకు ఇప్పించాల్సిందేనని వారు పట్టుబట్టారు. ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేశామని, అవసరమైతే జాతీయ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శీలం తులసయ్య, శీలం జంగయ్య, శీలం యాదయ్య, శీలం నర్సింహ, శీలం రంగయ్య, శీలం యాదగిరి, శీలం అంగద్‌కుమార్, సాకలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు విద్యార్థులు బాధ్యతతో మెలగాలి.

**ఎం జి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్.**

**నల్గొండ జూలై 22 ప్రభాత సూర్య** అధ్యాపకులు, విద్యార్థులు బాధ్యతతో మెలుగుతూ ఉన్నత విద్యను, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల స్థాపక దినోత్సవం మరియు బగారు పతకాల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కళాశాల 69 సవత్సరాలు పూర్తి చేసుకొని డెబ్బైయవ వసంతంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని అన్నారు. బంగారు పతకాలు పొందిన అభ్యర్థులను అభినందించారు. నాగార్జున ప్రభుత్వ కళాశాలకు రానున్న కాలంలో నాక్ 'ఎ' గ్రేడ్ రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దీనికి పూర్వ విద్యార్థుల సంఘం కూడా సహకరించాలని సూచించారు. అనేక విధాలుగా నిధులను సేకరించి కళాశాలను అభివృద్ధి చేయాలని అన్నారు. స్వయంప్రతిపత్తి కళాశాలలు పరిశోధనకు పెద్దపీట వేయాలని అన్నారు. అధ్యాపకులు పాఠం చెప్పడంతోనే సరిపెట్టుకోకుండా పరిశోధనలో నిమగ్నం కావాలని అన్నారు. తద్వారా సంబంధిత సబెక్ట్ లో ఎంతో అవహన పెరిగి విద్యార్థులు లబ్ది పొందుతారని అన్నారు. మెంటార్ గా ఉండాలని అన్నారు. మీద కాని వారు సూచించిన వారి పేరు మీద కాని బంగారు పతకాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా. జి. ఉపేందర్ రెడ్డి, తెలంగాణ కళాశాల విద్య విశ్రాంత సంయుక్త సంచాలకులు డా. జి. యాదగిరి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస రాజు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. రాజారాం, నాగార్జున ప్రభుత్వ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డా. కృష్ణప్రసాద్, విశ్రాంత అధ్యాపకులు డా. లింగయ్య, డా. లక్ష్మయ్య, మీనయ్య, అకాడమిక్ కొఆర్డినేటర్ డా. పరంగి రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, నాగార్జున పరీక్షల నియంత్రణాదికారి బత్తిని నాగరాజు, అంతర్గత నాణ్యతా ప్రమాణాల సమన్వయ కర్త డా. వై. వి. ఆర్. ప్రసన్న కుమార్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే చెల్లించాలి

రెండో దశ ఇందిరమ్మఇండ్లను ఎంపిక చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా




**చౌటుప్పల్.జూలై 22. ప్రభాత సూర్య** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పేదలకు సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని వెంటనే బిల్లులను చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రా గీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఎండి పాషా పాల్గొని మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోసే కాడ, బునియాది, గోడలు పూర్తి చేసే కాడ ఉన్న తొందర బిల్లులు చెల్లించే కాడ మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. నాలుగు స్లాబుల ప్రకారం రావలసిన బిల్లులు రాకపోవడంతో ప్రభుత్వం పై అపనమ్మకం ఏర్పడుతుందని అన్నారు. రెండో దశలో ఎంపిక చేయాల్సిన ఇండ్లను వెంటనే ఎంపిక చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున పైలట్ గ్రామాలుగా ఎంపిక చేసి వారికి అన్ని బిల్లులు చెల్లించి, వీరికి మాత్రం ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోతే లబ్ధిదారులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గం సభ్యులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, పల్లె మధుకృష్ణ,బోదాస్ వెంకటేష్, జక్కిడి దేవేందర్ రెడ్డి, మీసాల శీను, ఎలమంచిలి సంజీవ, కొంతం సుశీల, రోడ్డసోని చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ నీ ఆదర్శవంత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ప్రజలంతా ముందు ఉండాలి

తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి






**తుర్కయంజాల్,జూలై 22, ప్రభాత సూర్య:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన 100రోజుల ప్రణాళికలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలిపారు. తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. భువన్ సర్వేలో భాగంగా మిక్స్‌డ్, కమర్షియల్ భవనాలను గుర్తించి ఆస్తిపన్న మదింపు చేపడుతున్నామన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆటోల్లోనే చెత్తను వేయాలని సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, జరిమానా బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్, శానిటరీ ఇన్ స్పెక్టర్ వనిత, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ సురేష్, వార్డు ఆఫీసర్ బాలరాజు, జాఫర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. లింగోటం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ




**చౌటుప్పల్. జూలై 22. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో నూతనంగా రేషన్ కార్డుల మంజూరైన లబ్ధిదారులకు గ్రామ ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం నూతన రేషన్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కాంగ్రెస్ నాయకులు బీమిడి ప్రదీప్ జీ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ,ఎర్ర విక్రమ్,బోడిగే ఆనంద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి సాయి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి,రాచకొండ ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ, గంగాపురం నరహరి, ఢిల్లీ నాగరాజు రెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్లు రాచకొండ నర్సింహా, వనం రాజు, నాయకులు బాతరాజు రాజీవ్, ఆకుల మధు, మాజీ వార్డు సభ్యులు చేగురి వాణి, చెన్నగోని వినోద్, బాతరాజు ధనంజి, వనం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు డ్రైడే

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్



**పెబ్బేరు జూలై22 ( ప్రభాత సూర్య ).** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్ సూచించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు.మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారులు యోగేష్,లీలమ్మ,లావణ్య,జయ శ్రీ,రాములమ్మ,జవాన్ రాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో మాక్ పోలింగ్

### -ఆకట్టుకున్న విద్యార్థుల మాక్ పోలింగ్




**చౌటుప్పల్.జులై 22. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో మంగళవారం పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ల పర్యవేక్షణలో విద్యార్థులకు పాఠశాల విద్యార్థి నాయకుడి ఎంపికలో భాగంగా మాక్ పోలింగ్ ను నిర్వహించారు. ఎన్నికల నమూనా కార్యక్రమంలో భాగంగా ఎన్నికల నిర్వహణ,పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం,కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగానే నిర్వహించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా ఉపాధ్యాయుడు యమ్ శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహించారు.పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులను కేటాయించి ఉపాధ్యాయులు పోలింగ్ నిర్వహించారు.పాఠశాల విద్యార్థులంతా మాక్ పోలింగ్ ఎన్నికలలో ఉత్సాహంగా క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులు ఎన్నికలలో పోటీ దారులుగా.. ఓటర్లుగా..ఎన్నికల సిబ్బందిగా..పోలీసులుగా విధులు నిర్వహించి అలరించారు. ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ నమూనా ఎన్నికలను నిర్వహించినట్లు పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మాక్ పోలింగ్లో నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం,ఓట్ల లెక్కింపు,ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ, తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం, రేపటి తరం యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి, ప్రోత్సహించడానికి ఈ అనుభవం విద్యార్థులకు సహాయపడుతుందని పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి తెలిపారు. ఓట్ల లెక్కింపు తర్వాత విజేతలను ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో విఎస్ అచ్యుతా నందన్ కి నివాళులర్పించిన సిపిఎం మున్సిపల్ నాయకులు



**తుర్కయంజాల్,జూలై 22, ప్రభాత సూర్య:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అచ్యుతానందన్ మాజీ కేరళ సీఎంకు సంతాపాన్ని తెలియజేసింది. సిపిఎం పార్టీ మున్సిపల్ నాయకులు జె ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న సిపిఎం పార్టీ తుర్కయంజాల్ కమిటీ నాయకులు మండల సత్యనారాయణ మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా 2006 నుండి 2011 వరకు బాధ్యత వహించారు. కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడంలో తన చివరి శ్వాస వరకు పనిచేశారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడంలో ముఖ్యపాత్ర పోషించారు. వైద్యరంగంలోనూ విద్యారంగంలోనూ మిగిలిన అన్ని రంగాలలోనూ కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడంలో వీరు విశేష కృషి చేశారు. దేశంలో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బతికినంత కాలం నిబద్ధతతో పనిచేసిన గొప్ప నాయకుడు ఇంకా ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుకు తీరని లోటు అని తుర్కయంజాల్ సిపిఎం పార్టీ మున్సిపల్ సభ్యులు ఇల్లూరి భాస్కర్,కందుకూరి శారద తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ శాఖల కార్యదర్శులు పోడేండ్ల శ్రీనివాసులు, ఐతరాజు కృష్ణ, సీనియర్ నాయకులు బడుగు మాలాద్రి,బడుగు శంకరయ్య, నక్కుమల యాదగిరి, కే సత్యం,ఏం నరసింహ,జి సాయి,తదితరులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులు తాళలేకే భర్త ఆత్మహత్య.




**మర్రిగూడ(ప్రభాత సూర్య)** కట్టుకున్న భార్య వేధింపులు తాళలేక తనువు చాలించిన భర్త.. ఈ సంఘటన మంగళవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని భోజ్యా తండాకు చెందిన కరంటోతు అనిల్ వేప చెట్టుకు ఉరివేసుకొని విగత జీవిలా పడి ఉన్నాడు. సంఘటన చూసిన స్థానికులు పోలీసులకు, సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అక్కడి ప్రదేశాలను పరిశీలించి, వైద్య పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మంజుల వేధింపులు తాళలేకనే, మనస్థాపానికి గురైన అనిల్, తనువు చాలించాడని స్థానికులు చెబుతున్నారు.! మృతుడి తల్లి కమల ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**ప్రభాత సూర్య ప్రతినిధి, మర్రిగూడ:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో సీఎం సహాయ నిధి పేదలకు అందే విధంగా చూశారని తాజా మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని కుదాపక్షిపల్లి గ్రామానికి చెందిన దూసరి పూజితకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 20వేల రూపాయల చెక్కును మంగళవారం మండల మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. అనంతరం చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ.. వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో కుదాబక్షపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఊరిపక్క జంగయ్య, పందుల పాండుగౌడ్, మొహమ్మద్ జావిద్, మైలారపు గిరీష్, నక్క సంజీవ, మాధగోని లింగస్వామి, మాధగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డు ప్రెసిడెంట్ అందజేసిన మంత్రి, ఎమ్మెల్యే




**సిద్దిపేట :** కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు. కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్, కొండపాక తాసిల్దారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కామెంట్లు: రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కానీ పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టింది.9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసింది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా అమ్మేవారు. కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారు.
నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నాము.1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసింది. ఇండ్లను నిర్మించి ఇచ్చారు. వారి స్ఫూర్తితో 12 సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చాము. ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాము. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది.లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి.400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది.ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నాము. బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగింది.సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కామెంట్స్:రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియప్రజల అవుసరాలను బట్టి పంపిణి జరుగుతుంది.కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలి.రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలి జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరించాలి.

# వరంగల్‌లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి



**వరంగల్ :** వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారుకొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..
ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.
1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్ఏ, డెమో రూంలకు కేటాయించారు.
2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు.
3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు).
4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.